పొగనారు
పొగనారు కావలసినవారు
సంప్రదించండి !
డా. జె. శంకరరావు,
నెల్లూరు

ఉదయం
విజయవాడ
బుధవారం
27—11—1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49
PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO
సంపుటం : 61
సంచిక : 252
పుటలు : 4
వెల : 25 పైసలు



శుభ సమయములకు
చక్కని బహుమతులు
వాపాలాల్ & కం.
మద్రాసు-3.

స్మగ్లర్ల ఆస్తుల స్వాధీనానికి అవసరమైతే వేరేశాసనం: రాజ్యసభలో సుబ్రహ్మణ్యం హామీ

"ఆర్థిక పరిస్థితిపై ఆందోళన అనవసరం : కాంగ్రెసు నాయకుల అభిప్రాయం—"
"బహుశా వారి ఆర్థిక పరిస్థితిపై నేమో!"

న్యూఢిల్లీ, నవంబరు 26 : ప్రస్తుతం ఉన్న శాసనం చాలనట్లయితే, దొంగ చాటు రవాణాదారులు, వారిపై ఆధారపడిన వారి ఆస్తులు, బినామీగా ఉన్న వారి ఆస్తులను భుక్తపరచుకోవడానికి తాము సమగ్రమయిన శాసనాన్ని పార్లమెంటులో తీసుకు రాగలమని ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో చెప్పారు.

అయితే దొంగచాటు రవాణాదారులు, వారిపై ఆధారపడిన వారి ఆస్తులను భుక్తపరచుకోవడానికి రాష్ట్రపతి ఉత్తర్వు జారీ చేయాలని పలువురు ప్రతిపక్ష సభ్యులు, కాంగ్రెసు సభ్యులు కోరిన కోర్కెను ఆయన తిరస్కరించారు.

ఆర్డినెన్స్ అనేది ఒకేరకమయిన శాసనమని, ఈ విషయంలో న్యాయ నిపుణులను సంప్రదించాలని తాము అభిలషిస్తున్నామని ఆయన అన్నారు.

దొంగచాటు రవాణాదారుల ఆస్తులనుభుక్తపరచుకోవడానికి అవసరమయితే ప్రత్యేక శాసనం తీసుకు రాగలమని, ఆయన హామీ యిచ్చారు.

దొంగచాటు రవాణాదారులు, వారిపై ఆధారపడినవారి ఆస్తులు, వారి బినామీ ఆస్తులను గుర్తించి, నిజం నిరూపించడానికి దర్యాప్తు జరిపేందుకు ప్రస్తుతం ఉన్న ఆదాయపు పన్ను, సంపద పన్ను శాసనాలు చాలునని తాము అనుకుంటున్నామని ఆర్థిక మంత్రి చెప్పారు.

కొత్త శాసనం ఎప్పుడు తెస్తారో చెప్పాలని శ్రీ భూపేష్‌గుప్తా (మి.క) శ్రీ జగదీష్ జోషి (కాం) శ్రీ బిరేన్‌ఘోష్ (మార్క్సిస్టు) పట్టుబట్టి, అది ప్రభుత్వానికి సంబంధించిన విషయమని ఒత్తిడికి లొంగి తామువిషయం వెల్లడించబోమని ఆయన స్పష్టం చేశారు.

దొంగచాటు రవాణాదార్ల కార్యకలాపాలు, వారి ఆస్తుల విషయాన్ని భిన్న పద్ధతిలో ఎదుర్కోవాలని సభ్యులు చెప్పిన దానితో మంత్రి అంగీకరించారు. వారి ఆస్తులేవో నిర్ధారణ చేయడం ప్రస్తుత సమస్య అని, వాటిని గుర్తించిన తర్వాతనే సమస్యను మనం ఎదుర్కోగలుగుతామని ఆయన అన్నారు.

దొంగచాటు రవాణాదారులు లభ్యం చేసే కార్యకలాపాల ద్వారా సంపాదించిన ఆస్తులను ఆసాంతం భుక్తపరచుకోవడానికి వీలులేదని రాజ్యాంగాన్ని పరిశీలించవలసి వస్తుందని ఆయన వివరించారు.

న్యూస్‌ప్రింట్ దిగుమతి

న్యూఢిల్లీ, నవంబరు 26 : న్యూస్‌ప్రింట్ దిగుమతి చేసుకునేందుకు ప్రభుత్వ వాణిజ్య సంస్థ బంగ్లాదేశ్, కెనెడా, సోవియట్ యూనియన్, స్కాండినేవియా, చెకొస్లొవేకియా, జపాన్‌లలోని సరఫరాదారులతో చర్చలు జరిపింది. తత్ఫలితంగా వర్తమాన సంవత్సరంలో 1,06,785 టన్నుల న్యూస్‌ప్రింట్ దిగుమతికి కాంట్రాక్టులు కుదుర్చుకొన్నది.

ఫిన్లాండ్ మినహా మరే దేశంతోనూ ప్రభుత్వం ఈ సందర్భంలో చర్చలు జరుప లేదని వాణిజ్య శాఖ ఉపమంత్రి శ్రీ వి. పి. సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.



రైల్వే సిబ్బందిపై కేసులు : నాయకులతో మంత్రి మిశ్రా చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 26 : మేనెలలో సమ్మె జరిగింది లగాయతూ రైల్వే సిబ్బంది పైన అపరిష్కృతంగా ఉన్న కేసులను పరిష్కరించే సమస్యపై కార్మిక నాయకులతో నేటి నుంచి తాము చర్చలు జరుపుతామని రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు లోక్‌సభలో చెప్పారు.

"సమ్మె జరిగి సుమారు ఆరు మాసాలు అయింది. సిబ్బంది పట్ల కఠినంగా వ్యవహరించడం మా అభిమతం కాదు" అని ఆయన శ్రీ ఎస్. ఎం. బెనర్జీ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ సమస్యపై రైల్వే బోర్డు జనరల్ మేనేజర్లతో తాము యిదివరకే చర్చలు జరిపామనీ, తగిన ఆదేశాలతో మేనేజర్లు, ఇప్పుడు తిరిగి వెళ్ళారనీ మంత్రి వివరించారు.

పాట్నా, నవంబరు 26 : బీహారులోని గవర్నమెంటు డాక్టర్లు తమ వేతనాలు, సర్వీసు పరిస్థితులు మెరుగుదలను కోరుతూ డిశంబరు 12 నుంచి మూడు రోజులు మూకుమ్మడి సెలవు పెట్టడానికి మూడువేలమంది డాక్టర్లు తీర్మానించుకున్నారు.

లైసెన్సుల కుంభకోణంపై లోక్‌సభలో మళ్లీ రభస : సభాపతిని గౌరవించాలని సభ్యులకు ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 26 : సభను తప్పుదారి పట్టించినట్లు ప్రతిపక్ష సభ్యులు హక్కుల తీర్మానంతో తనపై చేసిన ఆరోపణలను ఖండిస్తూ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ ఒక ప్రకటన చేసిన దరిమిలా లైసెన్సుల కుంభకోణంపై లోక్‌సభలో నేడు మళ్లీ గంద్రగోళం చెలరేగింది.

సుమారు 12 మంది కాంగ్రెసు సభ్యులకు ప్రతిపక్ష సభ్యులకు మధ్య దాదాపు 20 నిమిషాల సేపు వాగ్వివాదాలు జరిగాయి. సభాపతి పట్ల, ఆయన నిర్ణయంపట్ల ప్రతిపక్ష నాయకులు గౌరవం చూపక పోయినట్లయితే తాము సభాకార్యకలాపాలను కొనసాగనివ్వమని కాంగ్రెసు సభ్యులు ఇంతకు మునుపు శ్రీ వాజపాయ్ బెదిరించినట్లుగానే బెదిరించారు.

తమ ప్రసంగాలకు అడ్డు తగులుతున్న కాంగ్రెస్ సభ్యులను నివారించవలసిందని ప్రతిపక్ష సభ్యులు పదేపదే సభాపతిని కోరిన సిదట ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి జోక్యం చేసుకుని, అలా అడ్డు రావడం ఎవరికీ ఇష్టం కాదనీ, కాని ఒక పక్షంవారు అందరోనూ చిన్న పక్షంవారు కేకలువేస్తూ సభను అకట్టుకొనడానికి ప్రయత్నిస్తున్నపుడు, సభాపతి నిష్పక్షికతను, హుందాతనాన్ని పదేపదే ...

"మనకు సుదీర్ఘమైన ఎజెండా ఉన్నది. యావత్తు దేశంలోనూ, ప్రపంచంలోనూ నెలకొని ఉన్న పరిస్థితిపై మనం ఇప్పటికంటె అధికమైన శ్రద్ధ చూపవలసి ఉంది." అని శ్రీమతి గాంధి అన్నారు.

"ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు సహకరించాలేగాని, మా పక్షాన్ని మిన్నకుండ వలసిందని అడిగి ప్రయోజనంలేదు." అని కూడా ఆమె అన్నారు.

ఒక ప్రతిపక్ష సభ్యుడు : పార్లమెంటుకు ఇచ్చిన హామీలను త్రోసిపుచ్చి మీరు కోర్టుకు వెళ్లారు. అందుకు మీరు సిగ్గుపడాలి.

ఆ వివాదట సభలో కొన్ని నిమిషాల సేపు గంద్రగోళం వ్యాపించింది. ఒక్కుమ్మడిగా చాలామంది బిగ్గరగా కేకలువేస్తూ మాట్లాడటం మొదలు పెట్టారు. ఎవరి మాటలు, వ్యాఖ్యలు వినిపించలేదు. కాంగ్రెసు, ప్రతిపక్ష సభ్యులు పరస్పరం చేసుకున్న కొన్ని ఆరోపణలపట్ల శ్రీ ఎస్. ఎన్. మిశ్రా ఆగ్రహంతో నిరసన తెల్పారు. వాటన్నిటినీ సభా రికార్డు నుంచి తొలగిస్తున్నట్లు సభాపతి చెప్పారు.

...

సభవారు నిర్వహించవలసిన నిర్ణీత కార్యక్రమం చాలా పున్నదనీ, ఇంతవరకు నిర్వహించింది బహు స్వల్పమనీ, అందువల్ల దానిపై శ్రద్ధ చూపవలసిందనీ ఆమె విజ్ఞప్తి చేశారు.

శ్రీ మిశ్రా వ్యాఖ్యలకు ఆక్షేపణ చెప్పడానికి కాంగ్రెసు సభ్యులు శ్రీ సి. ఎం. స్టీఫెన్, శ్రీ లక్కప్ప లేచినిలబడగా, "మీ పార్టీవారు ఏమి చేస్తున్నారో చూడండి" అని శ్రీ పీలూ మోడి, ప్రధాన మంత్రిని ఉద్దేశించిఅన్నారు.

రోగికి రెండవ గుండె ఏర్పాటు

కేప్‌టవున్, నవంబర్ 26: ప్రాణాపాయస్థితిలో ఉన్న ఒక రోగికి గుండె మార్పిడి చేయడానికి బదులు రెండవ గుండెను పెట్టిన ఉదంతం ఇక్కడ వెల్లడైంది.

గుండె మార్పిడి చేయడంలో సుప్రసిద్ధులైన ప్రొఫెసర్ క్రిస్టియన్ బెర్నార్డ్, ఆయన బృందం ఈ పని సాధించినట్లు ఇక్కడి గ్రూట్ షూర్ ఆసుపత్రి ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

రోగికి శస్త్ర చికిత్స చేసి రెండవ గుండెను అమర్చడం ఇదే ప్రథమం.

రోగి మొదటి గుండెకు ప్రక్కనే రెండవ గుండె అమర్చబడింది. ఈ రెండవది రక్త ప్రసారం మెరుగుపడేందుకు మాత్రమే తోడ్పడుతుందని పేర్కొన్నారు.

ఈ శస్త్ర చికిత్స కార్యక్రమం పూర్తికావడానికి కొన్ని గంటలు పట్టింది. రోగి పరిస్థితి సంతృప్తికరంగానే ఉన్నదని ఆసుపత్రి అధికారులు చెప్పారు.

ప్రొఫెసర్ బెర్నార్డ్ సరిగా ఏడు సంవత్సరాల క్రితం 1967 డిశంబరు 2వ తేదీన ప్రథమంగా శస్త్ర చికిత్స ద్వారా గుండె మార్పిడి చేశారు.

కారు ప్రమాదంలో మరణించిన పదేళ్ల బాలికకు చెందిన గుండెను తీసి, 58 సంవత్సరాల వయసు గల ఈ రోగికి అమర్చారు.

జాబితాపద్ధతి ఎన్నికలు: లోక్‌సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, నవంబరు 26 : జాబితా పద్ధతి ఎన్నికల నిర్వహణను పరిశీలించడానికి నిపుణుల సంఘాన్ని ఎందుకు నియమించలేదని అన్న ప్రశ్నకు నేడు లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు న్యాయశాఖ సహాయమంత్రి డాక్టర్ సరోజినీమహిషి ఇచ్చిన సమాధానాన్ని రాబట్టుకొనలేకపోయారు. 1972లో పార్లమెంటు సమిష్టి సంఘం నిపుణులసంఘాన్ని వేయాలనిసిఫార్సుచేసింది.

నిపుణుల సంఘాన్ని ఎందుకు వేయలేదని శ్రీ మాధవరావ్ సింధియా, శ్రీ ఇంద్రజిత్‌గుప్తా, శ్రీ జగన్నాథరావుజోషి పదేపదే ప్రశ్నించారు కాని సమాధానం రాబట్టలేకపోయారు.

సమిష్టి సంఘం అనేక సూచనలు చేసిందనీ, ప్రజా ప్రాతినిధ్యం చట్టాన్ని సవరిస్తూ గత డిశంబరులో ప్రతిపాదించిన బిల్లులో కొన్ని సిఫార్సులను చేర్చామనీ డాక్టర్ మహిషి చెప్పారు.

సూడాన్ అధ్యక్షుడు నైమేరీ భారత్ రాక : రాష్ట్రపతి ప్రభృతుల ఘన స్వాగతం

ఆరు సూత్రాల పథకంక్రింద రాష్ట్రంలో చిన్న నీటివనర్లపై ఈఏడు రు361లక్షలఖర్చు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 26 : ఆరు సూత్రాల పథకం కింద రాష్ట్రంలో వర్తమాన సంవత్సరంలో చిన్న నీటి వనరుల నిర్మాణానికి, మరమ్మత్తులకు మొత్తం రు. 361.71 లక్షలు వ్యయమంచనున్నట్లు చిన్నతరహా నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ అనెం వెంకటరెడ్డి ఇవాళ ఉదయం సచివాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ తెలియజేశారు.

ఇందులో కోస్తా ఆంధ్ర ప్రాంతంలో రు. 99.43 లక్షలు, రాయలసీమలో రు. 75,84 లక్షలు, తెలంగాణాలో రు. 186.04 లక్షలు ఖర్చు చేస్తారు. ఇదిగాక మూడు ప్రాంతాలలో మామూలు నిధుల నుంచి రు. 215 లక్షలు వ్యయపరచనున్నట్లు ఆయన పేర్కొన్నారు. దుర్భిక్ష నివారణ కార్యక్రమాల క్రింద నాలుగు రాయలసీమ జిల్లాలు, మహబూబ్‌నగర్ జిల్లా, నల్గొండ, ప్రకాశం జిల్లాలలోని కొన్ని ప్రాంతాలను కేంద్ర సహాయంలో మరో రు. 75.70 లక్షలు వ్యయపరచినట్లు శ్రీ వెంకటరెడ్డి తెలిపారు.

కోస్తా ఆంధ్ర జిల్లాలలో ఈ ఏడాది రు. 54.52 లక్షలు వ్యయం కాగల 18 కొత్త పథకాలు, రు. 30.92 లక్షలు ఖర్చు కాగల పునరుద్ధరణ, మరమ్మత్తు పథకాలు 118 చేపట్టబడతాయి. దీనివల్ల ... 221.51 లక్షలు వ్యయం అవుతుంది. అందుకోసం ఈ ఏడాది రు. 74.97 లక్షలు కేటాయించబడింది. దీనివల్ల 76903 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం చేకూరుతుందని మంత్రి చెప్పారు.

రాయలసీమలో చేపట్టి 262 మిగిలిపోయిన పనులలో 233 మరమ్మతులకు సంబంధించినవి. వీటికి రు. 200.43 లక్షలు ఖర్చు అవుతుంది. ఈ ఏడాది రు.56.99 లక్షలు కేటాయింపు జరిగింది. 26,652 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం చేకూరుతుంది.

తెలంగాణాలో చేపట్టి మిగిలిపోయిన 79 పథకాలలో 10 మరమ్మత్తులకు సంబంధించినవి. వీటికి మొత్తం రు. 22.25 లక్షలు ఖర్చు కాగలదు. ఈ ఏడాది ఇందు నిమిత్తం రు. 108.68 లక్షలు కేటాయించారు. ఇవి పూర్తయ్యేసరికి 48,766 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం చేకూరుతుందని మంత్రి శ్రీ వెంకటరెడ్డి వివరించారు.

జె. పి. ఉద్యమం : తిమ్మారెడ్డికి విజ్ఞప్తి

సమితి మాజీప్రధానకార్యదర్శి ఉథాంట్ మృతి: ప్రధాని ప్రభృతుల నివాళులు

హైదరాబాద్ అభివృద్ధికి అనధికార సంఘం: పురపాలక మంత్రి అధ్యక్షత

ప్రేలుడు పదార్థం, చురకత్తితో లోక్‌సభ గ్యాలరీ చేరబోయిన యువ ఉద్యోగి అరెస్టు

న్యూఢిల్లీ, నవంబర్ 26 : నేటి మధ్యాహ్నం దాటాక కొంత సేపటికి లోక్‌సభ ప్రేక్షకుల గ్యాలరీకి పోయే తోవలో ఒక ప్రేలుడు పదార్థాన్ని, కత్తిని వెంట నుంచుకున్న 24 సంవత్సరాల వయసు గల ఒక యువకుణ్ణి లోక్‌సభ రక్షక సిబ్బంది కస్టడీలోకి తీసుకున్నారు. అతడు రక్షణ శాఖలో పనిచేస్తున్న సివిలియన్ ఉద్యోగి అని చెప్పబడింది.

ఆ ప్రేలుడు పదార్థం కొంతమందిని చంపగలిగే శక్తి గలదని సభా రక్షక సిబ్బంది అధిపతి తెలిపారు. ఆ యువకుడు ఉద్రిక్తంగా ఉన్న తన కోటు జేబులో ఆ ప్రేలుడు పదార్థం ఉన్న పాత్ర నుంచుకున్నట్లు రక్షక సిబ్బంది కనుగొన్న వెంటనే గ్యాలరీలకు ప్రవేశ మార్గాన్ని మూసివేయడం జరిగింది. తన పేరు ఇందర్‌జిత్‌సింగ్ అనీ ఆ యువకుడు చెప్పాడు.

తన వద్ద నున్న వస్తువులను డిపాజిట్ ... పటిష్టం చేయబడ్డాయి. ప్రేలుడు పదార్థం పడివున్న చోటుకు ఎవరూ వెళ్ల వీలులేకుండా బందోబస్తు చేశారు.

గాలరీనుంచి తిరిగివస్తున్నవారు జరిగిందేమీ గుర్తించలేదు. సభా కార్యక్రమాలు అవిచ్ఛిన్నంగా జరిగిపోయాయి.

ఆ యువకుడు రక్షణ సర్వీసులలో దిగువ తరగతి గుమాస్తా అని గుర్తించబడింది. మధ్యప్రదేశ్‌కు చెందిన ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ డి. ఎస్. ప్రధాన్ ఆ యువకునికి గ్యాలరీలోకి వచ్చేందుకు ప్యాస్ ఇచ్చారు.

లోక్‌సభచే జైలుశిక్ష విధింపు

లోక్‌సభ ఆ యువకునికి డిశెంబర్ 20 వరకు కఠిన కారాగార శిక్ష విధించింది ఈ మేరకు తీర్మానాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ప్రతిపాదించగా లోక్‌సభ దానిని ఆమోదించింది.

పింఛన్ కేసుల సత్వర పరిష్కారం: ప్రభుత్వ చర్యలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

వస్త్రాల ధర తగ్గింపు: ప్రభుత్వం సలహా

మరణము

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. కార్తిక శు. త్రయోదశి

1974వ సం. నవంబరు 27 బుధవారం బుధ శు త్రయోదశి: రా. 10.51, అశ్విని ప 3 08, వర్జ్యం: ప. 11.01 మొదలు 12 39 వరకు. రా. 12.44 మొదలు 2.20 వరకు.

1974వ సం. నవంబరు 28 గురువారం గురు శు చతుర్దశి: రా. 10.02, భరణి: ప 3 09, వర్జ్యం : రా. 2.51 మొదలు 4 25 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు వవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములం కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. కార్తిక శు. త్రయోదశి
బుధవారం

నరోరా

నరోరాలో కాంగ్రెసువారు ఏర్పరచుకున్న సమావేశం ఒక విధంగా శ్రీ జయప్రకాశ్‌నారాయణ ఉద్యమానికి సమాధానం వంటిది. ఈ సమావేశం ఏర్పరచుకొనటంవలన కాంగ్రెసుపార్టీ నాయకులు సర్వోదయనాయకుడి ఆరోపణలని జాగ్రత్తగా పరిశీలించి తగినచర్యలు తీసుకొనటానికి ప్రయత్నిస్తున్నారని భావించవచ్చు. ప్రస్తుతం దేశంలో వివిధ ప్రాంతాలలో ప్రజలని పీడిస్తున్న సమస్యలు ఏమిటో అందరికీ తెలుసు. ఇవి ఎక్కువగా ఆర్థిక సమస్యలే. దేశాన్ని పాలించే వర్గాల వారు అనుసరిస్తూ వచ్చిన విధానాలు కొన్ని ఈ సమస్యల సృష్టికి కారణాలు అయ్యాయి. ఆ సమస్యలు తీవ్రరూపాలు దాల్చటానికి కూడా కారణాలు అయ్యాయి. ప్రపంచం అంతటా కనిపిస్తున్న ఆర్థిక సంక్షోభం అన్నిరకాల సమస్యలనీ తీవ్రతరం చేస్తోంది. కాంగ్రెసువారు తమ ప్రచారానికి లొంగిపోవటం తగ్గించుకుని సామాన్యప్రజలకి తెరిపిని ఇచ్చే విధానాలని గురించి ఆలోచించటం మంచిది. కొంతవరకు ఇటువంటి చైతన్యం అధికారంలో ఉన్నవారిలో కలిగిందనటానికి నిదర్శనాలు ఉన్నాయి. అయితే, నరోరా సమావేశంలో వెలువడిన 13 సూత్రాల పథకం కొత్త పరిణామాలని తీసుకువచ్చేటట్లుగాలేదు. బీదవారికి, హరిజనులకి గృహ సౌకర్యాలు, మురికివాడలని బాగుచేయించటం, పేదవిద్యార్థులకి స్కాలరుషిప్పులు, నగర ప్రాంతాలలో చౌకగృహాల నిర్మాణం—ఇటువంటివి ఈ పథకంలో ప్రముఖంగా కనిపిస్తాయి. వీటి విషయమయి ఎటువంటి ఆక్షేపణా ఉండనవసరంలేదు. బలహీన వర్గాలుగా పిలువబడే వారి బాధలు తగ్గాలంటే ఎవరూ కాదనలేరు. నేటి పరిస్థితులలో నరోరా పథకం ఎంతవరకు అమలు కాగలదన్న ప్రశ్నకి సమాధానం చెప్పటం మాత్రం కష్టం. అయిదవ పంచవర్ష ప్రణాళిక పూర్తి స్వరూపమే ఇంతవరకు బయటపడలేదు. శ్రీ జయప్రకాశ్‌నారాయణ ఖండిస్తున్న సమస్యల పరిష్కారం గురించి నరోరా సభ అంతగా పట్టించుకున్నట్లు తోచదు. 13 సూత్రాల పథకం రాజకీయ ప్రచారంకోసం తయారుచేసినదయితే అది అంతగా ఫలితాలని ఇవ్వలేకపోవచ్చు. దానిని చిత్తశుద్ధిలో అమలుపరచినట్లయితే మాత్రం భారతదేశంలో ఎందరికో మేలు కలుగుతుందని భావించవచ్చు.

తిరుపతిలో యోగ పరిశోధన సంస్థ: ఆరంభంలో రు. 25 లక్షల పెట్టుబడి

మద్రాసు, నవంబరు 26 : తిరుపతిలో నెలకొల్పదలచిన యోగ, ఆయుర్వేద, వేద, సంగీత పరిశోధనా సంస్థ మొదటి దశకు ఆరంభంలో 25 లక్షల రూపాయల పెట్టుబడి అవసరమని తమిళనాడు గవర్నర్, యోగ పరిశోధనాసంస్థ అధ్యక్షుడు శ్రీ కె. కె. షా నిన్న ఇక్కడ తెలియజేశారు. మొదటి దశ నాలుగేండ్లలో అమలు జరుగుతుందని ఆయన చెప్పారు.

సంస్థను ఏర్పాటు చేయడానికి అవసరమయిన 200 ఎకరాల స్థలాన్ని అభివృద్ధి పరచడానికి మరో 15 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని ఆయన అన్నారు. 3500 అడుగుల ఎత్తున వున్న ప్రదేశంలో ఈ స్థలానికి మంజూరు చేయడానికి తిరుమల తిరుపతి దేవస్థానం వారు అంగీకరించారని శ్రీ షా ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

సంస్థ పాలకవర్గం శ్రీ షా అధ్యక్షతన మొన్న హైదరాబాద్‌లో సమావేశమయింది. సంస్థ కార్యకలాపాలకు వెంటనే ప్రారంభించడానికి వీలుగా కొత్త సత్రము నొక దానిని సంస్థ పరంచేయడానికి అంగీకరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తిరుమల తిరుపతి దేవస్థానానికి పాలకవర్గం ధన్యవాదాలు తెలిపింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు సంస్థకు ఉపాధ్యక్షులుగా వున్నారు.

సంస్థ రెండవ దశ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నామని, ఆ దశకు 80 లక్షల రూపాయల పెట్టుబడి, పది లక్షల రూపాయల సాలీనా ఖర్చు వుంటుందని శ్రీ షా తెలిపారు. తిరుపతి యోగ పరిశోధనా సంస్థతో నిలిసం కావడానికి హైదరాబాద్‌లో పతంజలి యోగ పరిశోధనా సంస్థవారు అంగీకరించారని ఆయన వెల్లడించారు.

జె. పి. ఉద్యమానికి అకాలీదళ్ మద్దతు

అమృతసర్, నవంబరు 26 : అకాలీదళ్ కార్యవర్గం ఇక్కడ సమావేశమై బీహారులో జె. పి. ఉద్యమాన్ని బలపరుస్తూ బీహారు అసెంబ్లీ రద్దును కోరుతూ తీర్మానం చేసింది.

చిన్న నాణేలను కరగించేవారిని శిక్షించే చట్టాన్ని శాశ్వతం చేయడానికి బిల్లు

న్యూఢిల్లీ, నవంబరు 26 : చిన్న నాణాలకు సంబంధించి నేరాలు చేసే వారిని శిక్షించడానికి ఉద్దేశించిన చట్టాన్ని శాశ్వతం చేయడానికి ఆర్థిక శాఖ ఉపమంత్రిణి శ్రీమతి సుశీలారోహత్గీ నేడు రాజ్యసభలో ఒక బిల్లును ప్రవేశపెట్టారు.

ప్రస్తుత చట్టం 1971 డిశంబరు 11న [illegible]

గుంటూరులో రెండు వర్గాల విద్యార్థులమధ్య కొట్లాట : ముగ్గురికి గాయాలు

గుంటూరు, నవంబర్ 26: నిన్న మధ్యాహ్నం ఇక్కడ టి. జె. పి. ఎస్. కళాశాల [illegible]

ఇంటర్ విద్యార్థులచే తరగతుల బహిష్కరణ

[illegible]

క్రికెట్

గ్రీనిడ్జ్, ల్లాయడ్ సెంచరీ

బెంగుళూరు, నవంబరు 26: ఇక్కడ భారత్—వెస్టిండీస్ మధ్య జరుగుతున్న క్రికెట్ పోటీలో నేడు ఆట ముగిసే వేళకు భారత్ జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో 2 వికెట్లు నష్టానికి 36 పరుగులు చేసింది.

టీ విరామ సమయానికి వెస్టిండీస్ జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్ల నష్టానికి 326 పరుగులు చేసి భారత్‌కన్నా 355 పరుగులు ఆధిక్యతతో వున్నది. గ్రీనిడ్జ్, ల్లాయడ్‌లు సెంచరీలు కొట్టారు. అయితే గ్రీనిడ్జ్ 107 పరుగులకు ఔటయ్యారు. ల్లాయడ్ 156 పరుగులుతీసి ఔట్ కాకుండా వున్నాడు.

భారత్, వెస్టిండీస్‌ల మధ్య ఇక్కడ జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్ట్‌లో నాల్గవ రోజుగా నేడు భోజన విరామ సమయానికి వెస్టిండీస్ జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో మూడు వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది.

వెస్టిండీస్ జట్టు నాయకుడు ల్లాయడ్ అత్యద్భుతంగా బ్యాట్ చేసి తన జట్టును బాగా ఆదుకున్నాడు. ల్లాయడ్ బ్యాటింగ్‌కు వచ్చేసరికి వెస్టిండీస్ మూడు వికెట్ల నష్టానికి 75 పరుగులు మాత్రమే చేసింది. ల్లాయడ్ బ్యాటింగ్ ప్రారంభించి 75 నిముషాలలో తమ జట్టు స్కోరును అమాంతం పెంచివేశాడు. భోజన విరామ సమయా[illegible] ఉంది.

కల్లిచరన్, రిచర్డ్సు అవుటయ్యారు. గ్రీనిడ్జ్, ల్లాయడ్‌లు బ్యాటింగ్‌కు వచ్చారు. భారతీయ బవులర్లు చంద్రశేఖర్, ప్రసన్న నేడు బ్యాటింగ్‌కు వచ్చిన మొదటి ముగ్గురు వెస్టిండీస్ ఆటగాండ్రను (కల్లిచరన్, గ్రీనిడ్జ్, రిచర్డ్స్) ఒక ఆట ఆడించారు. రిచర్డ్సు అవుటయినతరువాతవచ్చిన ల్లాయడ్స్ మాత్రం భారతీయ బవులర్ల ధాటిని గట్టిగా తట్టుకుని బ్యాట్ చేశాడు. ల్లాయడ్, గ్రీనిడ్జ్ కలిసి లంచ్ వేళకు 101 పరుగులు తీశారు. అప్పటికి గ్రీనిడ్జ్ స్కోరు 63 పరుగులు.

356 పరుగులకు డిక్లేర్

వెస్టిండీస్ జట్టు ఆరు వికెట్ల నష్టానికి 356 పరుగులు తీసి తన రెండవఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది.

టీ విరామ సమయం తర్వాత 20 నిముషాలకు ఈ డిక్లేర్ జరిగింది. భారత్ జట్టు ఈ టెస్టులో గెలవాలంటే 390 నిముషాలలో 386 పరుగులు తీయవలసి వుంటుంది.

దొంగ డాక్టరు అరెస్టు

కోజికోడ్, నవంబరు 26 : కేరళ, తమిళ [illegible]

రైల్వేలలో సరఫరా చేసే ఆహారం అధ్వాన్నస్థితి: లోక్‌సభలో విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 26 : [illegible]

దినఫలం

27-11-1974 బుధవారం

శక సం. 1896 మార్గశిరమాసం 6

★ మేషం: అన్నివ్యవహారాల్లోను అనుకూలత లభించగలదు. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది.

★ వృషభం : లాభం రావలసిన వ్యవహారాల్లో నష్టం రావచ్చును. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది.

★ మిథునం : మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

★ కర్కాటకం : అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

★ సింహం : మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

★ కన్య : ఆందోళన కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. ఆరోగ్యం బాగుండదు.

★ తుల : రావలసిన డబ్బు అందగలదు. కుటుంబ సంతోషం లభిస్తుంది. పాటివారిలో గౌరవం బాగుంటుంది.

★ వృశ్చికం : రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి.

★ ధనుస్సు : వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకుంటారు.

★ మకరం : సామాన్యమైన పనులకు కూడా ఎంతో కృషిచేయవలసి వస్తుంది. పుణ్యకార్యాలు నెరవేరతాయి.

★ కుంభం : అనుకూలమైన వార్తలను వింటారు. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి.

★ మీనం: ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

— మహేష్

చిత్ర చరిత్రం

అభిమాన కథానాయకుడైన వైనం!

[illegible]

...కొన్నాళ్ళ తర్వాత ... కృష్ణంరాజు ... నటనపై ప్రేక్షకులకు ఇష్టమున్నదని "బంట్రోతు భార్య, కృష్ణవేణి, ఆడపిల్లల తండ్రి" ... నిరూపించాయి.

నేర్చినది రవ్వంత, నేర్చవలసినది కొండంత అన్న భావాన్ని తు. చ. తప్పక అమలుపరుస్తూ ఈ కృషీవలుడు ముందు మరింత పెరగడానికి, ప్రజలకు దగ్గరివాడు అవడానికి, ఇతడు అనుసరించే మంచి పద్ధతులేవి ... శ్రమ వ్యక్తులు అనే మాటలు త్వదూరం కావు. ఈయన నటించిన "పుట్టింటి గౌరవం, చిన్ననాటి కలలు, సూర్యకాంతి, భారతి" చిత్రాలు మంచి పేరును తెచ్చిపెడతాయి ... ప్రభాకరరెడ్డి నిర్మిస్తున్న 'స్వతంత్రం వచ్చింది' అన్న చిత్రంలో కృష్ణంరాజు ధరిస్తున్న పాత్రలో స్పెషల్ త్రిల్ వున్నది ... తలపెట్టిన ... ఇతడి వేషంలో విశేషం వున్నది.

హీరోగా పరిచయమై, కొన్నాళ్ళు విలన్ నాయకుడై, మళ్ళీ నాయకుడైన ఈయనకు ప్రజలలో ప్రత్యేకమైన పలుకుబడి వున్నది. దీనిని ఎవరూ కాదనలేరు.

మాఊరిసమస్య

కారిద్దకొరత

(10రూ.లుబహుమతిపొందినలేఖ)

నాలుగు వేలమంది జనం పంటుగా ఉన్న మా వూరికి ఆసుపత్రి లేదు.

గారపాటి అరుణకుమార్, జి. ధర్మరాజు (టీచరు) కుమారుడు, కాల్దారి, వయా నిడదవోలు, ప. గో. జి.

ఆవకూరు దీపాలు

ఆవకూరుకి కరెంటు వచ్చి ఆరు సంవత్సరాలయింది. అవి మాత్రం వెల[illegible]

పసపల్లి సమస్య

[illegible]

జీతాలు రావాలి

[illegible]

"లేఖలు" పంపే వారికి మనవి

[illegible]

చిత్ర సమీక్ష

శ్రీ వేంకటేశ్వర కళ్యాణం

శ్రీ వేంకటేశ్వరస్వామి ఏడుకొండల మీద ఏ విధంగా అవతరించిందీ ఎ. ఎస్. ఫిలిమ్స్ వారి "శ్రీ వేంకటేశ్వర కళ్యాణం" చిత్రంలో భక్తజనరంజకంగా చూపించారు.

అంగర సత్యం సమర్పించిన ఈ పూర్తి [illegible]

— వి ఆర్

సంక్షిప్త వార్తలు

మోరి

[illegible]

తాడేపల్లిగూడెం

[illegible]

మార్కాపురం

[illegible]

నిడప్రోలు

[illegible]

కేంద్రానికి వ్యతిరేకంగా జె. పి. కార్యక్రమం: ప్రతిపక్ష నాయకుల మద్దతు

న్యూఢిల్లీ, నవంబరు 26 : [illegible]

రు 1 కోటి నిధితో కృష్ణాజిల్లాలో బలహీన వర్గాల సహకారసంస్థ ఏర్పాటు: కలెక్టర్ వెల్లడి

గుడివాడ, నవంబరు 26 : [illegible]

రు 110కోట్లతో రాయలసీమ పారిశ్రామికీకరణ: కె. బి. నరసప్ప ప్రకటన

కర్నూలు, నవంబరు 26: [illegible] ...సీమ ప్రణాళిక, అభివృద్ధి కమిటీ ఒక "బ్లూ ప్రింట్" తయారు చేసిందని, కమిటీ చెయిర్మన్ శ్రీ కె. బి. నరసప్ప, మొన్నఇక్కడ ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో, తిరుపతి—రేణిగుంట ప్రాంతంలో పరిశ్రమల సముదాయం ఏర్పాటు, డోన్‌లో కాల్షియం కార్బైడ్‌కర్మాగారం ఏర్పాటు చేయటం కర్నూలు సమీపాన ఒక పేపరు మిల్లునెలకొల్పటం చేరి వున్నవి.

తమను, ఆర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డిని అభినందించడానికిగాను ఏర్పాటయిన సభలో శ్రీ నరసప్పప్రసంగించారు.

వెండి, బంగారం ధరలు

నవంబరు 26:

బొంబాయి మార్కెట్

వెండి కిలో	రు.	1127—00
బంగారం	రు.	524—00

బాలకాండం

యథాతథ రామాయణం

6 వ సర్గ

రాం పురిం స మహాతేజా
రాజా దశరథో మహాన్
శశాస శమితామిత్రో
నక్షత్రాణీవ చంద్రమాః 27

శత్రు శాస్త్ర ప్రావీణ్యముతో మిక్కిలి తేజస్కుడై శత్రు సంహారముతో కుల పురుషుడైన సూర్యుణ్ణి పోలి, ప్రజా పరిపాలనలో రాజచంద్రుడై నక్షత్రాలను చంద్రుడు రాగ జనులను పాలిస్తూ ఉండేవాడు.

తాం సత్యనామాం దృఢతోరణార్గళాం

ఇది 6వ సర్గ

[సశేషం]

తెలుగు బాష

[illegible]

భాగ్యలక్ష్మి 'డ్రా'

[illegible]

టైపురైటింగ్ పరీక్షలు

[illegible]

7వ తరగతి-కర్నూలు

[illegible]

తపాలా సౌకర్యాలు

[illegible]

లేఖలు

[illegible]

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(ప్రజాపనుల శాఖ)

టెండరు నోటీసు

నెం DB/5D1-2555 M   తేది 14-1-74

ఈ క్రింద సూచించిన పని చేయుటకు రిజిష్టర్డు క్లాసు (1) మరియు ఆపై క్లాసు కంట్రాక్టర్లనుండి మరియు పేరుపొందిన సంస్థలనుండి నిర్ణీత ఫారములలో సూపరింటెండింగు ఇంజనీరు (P.W.D.) శ్రీకాకుళం సర్కిలు, శ్రీకాకుళం వారి కార్యాలయములో తేది 3—1—1975 సా. 4 గంటలు వరకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు								
1	2	3	4	5	6	7	8	9
శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛాపురము తాలూకాకు సంబంధించిన గొనమ్రి పెద్ద-బీలబట్టి డ్రైనేజి స్కీముయొక్క ఔట్ ఫాల్ స్లూయిసు, యుద్ధ వానిపాలెం గ్రామము దగ్గర కట్టుట.	3—1—1975	రూ. 3,600	రూ. 240	ఒకనెల	18 నెలలు	రూ. 30.90	27-12-1974 వరకు	21.12.74 వరకు 31.12.74 వరకు

టెండర్లు సూపరింటెండింగు ఇంజనీరు (పి.డబ్ల్యు.డి.) శ్రీకాకుళం సర్కిలు, శ్రీకాకుళం వారి కార్యాలయములో తేది 3-1-1975 సా. 4 గంటలకు అందునట్లు పంపవలెను. టెండరు అదే రోజున సాయంకాలము 4—30 గంటలకు హాజరయిన టెండరుదారు లేక వారి ఏజంటు సమక్షములో తెరువబడును.

పనికి సంబంధించిన టెండరు పత్రములు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయములో పనిచేయు వేళలయందు తే 21-12-74 నుండి తే 31-12-74 వరకు ప్రతి ఒక్కంటికి రు. 30.90 (అక్షరముల ముప్పది రూపాయల తొంబది పైసల మాత్రము) రుసుము చలానా ద్వారా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి. పార్వతీపురం డివిజను, పార్వతీపురమునకు చెందునట్లు 882 P.W. III అదర్ రెమిటెన్స్ అక్కౌంటుకు చెల్లించి చలానాను దరఖాస్తుతో జతపరచి పొందవచ్చును. [illegible]

[illegible]

(సం) డి. సంజీవరాజు,
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి.
శ్రీకాకుళం సర్కిల్, శ్రీకాకుళం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు, రహదారులు మరియు భవనముల శాఖ

సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము, నెల్లూరు సర్కిల్, నెల్లూరు టెలిఫోన్ నెం. 1085

చిట్ టెండరు నోటీసు నెం 177/4-75 తేది 8-11-74

సీలువేసిన టెండర్లు లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై నెల్లూరు రహదారులు మరియు భవనములశాఖ, నెల్లూరుసర్కిలు, సూపరింటెండింగు ఇంజనీరు వారిచే యీ క్రింద ఉదహరించబడిన పనులకు ఎదురుగా సూచించిన ప్రకారము రిజిష్టరు అయిన కంట్రాక్టర్ల నుండి తేది 10-1-75 మధ్యాహ్నము 3 గంటలవరకు (ఐ.ఎస్.టి.) నెల్లూరులో వారి కార్యాలయము వద్ద తీసికొనబడును. టెండర్లు అదేరోజు మధ్యాహ్నము 3—30 గంటలకు సూపరింటెండింగు ఇంజనీరు వారిచేగాని, వారిద్వారా అధికారము పొందిన వారిచేగాని తెరువబడును.

టెండరు షెడ్యూలు కోరువారు తాము సిబిలు పనులకు సరియగు క్లాసులో కంట్రాక్టరు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజాపనులశాఖలో రిజిష్టరుఅయినట్లు దాఖలా చూపవలయును.

వరుస నెం.	పనియొక్క పేరు	ప్రథమ ధరావత్తు సొమ్ము: చలానా లేక బ్యాంకు డ్రాఫ్టు	ప్రథమ ధరావత్తు సొమ్ము: బ్యాంకు గ్యారంటీ		టెండరు షెడ్యూలు ఖరీదు అమ్మకపు పన్నుతో సహా			
1.	మద్రాసు — కలకత్తా జాతీయరహదారి నెంబరు 5 కి.మీ 361.630 నుండి 376.130 (మైలు 224/0 నుండి 233/0) వరకు వెడలు చేయుట మరియు బలపరచుట. (మిగిలియున్న పనిచేయుట)	రు. 39000	రు. 26000	హెచ్. ఎంటిలు	రు. 206	18 నెలలు	ఒకటవ తరగతి	

టెండరు షెడ్యూలులు కోరువారు

టెండరుషెడ్యూలు కొరకు సూపరింటెండింగు ఇంజనీరు (రహదారులు, భవనములు) సర్కిలు, నెల్లూరు వారికి 20-12-74 తేది సాయంత్రము 5 గంటలలోగా చేరునట్లు, దరఖాస్తులు పంపవలయును. దరఖాస్తు టెండరు షెడ్యూలు ఖరీదు నిర్ణీత కాలములో సూచించిన విధముగా ఆ పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదారులు—భవనములు) డివిజను వారి ఖాతాకు "882 P.W. III అదర్ రెమిటెన్సెస్" పద్దు క్రింద గవర్నమెంటు ట్రెజరీలోనైనా జమచేసిన చలానా జతపరచవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

[illegible]

వర్కింగ్ డాక్టర్ మెహబూబ్ అలీ ఖాన్,
సూపరింటెండింగు ఇంజనీరు,
ప్రజాపనులు, రహదారులు మరియు భవనములశాఖ,
నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

పార్లమెంట్ వద్ద ఘెరావ్: జయప్రకాశ్ సూచనకు కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల మద్దతు

న్యూఢిల్లీ, నవంబరు 26 : కాంగ్రెసు ప్రభుత్వాన్ని అధికారం నుంచి తొలగించివేసేందుకు పార్లమెంటు ప్రస్తుత సమావేశ కాలంలో 10 లక్షల మంది ప్రజలచేత పార్లమెంటు భవనం ఘెరావోను నిర్వహించాలని నిన్నిక్కడ కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల సమావేశంవారు నిర్ణయించారు.

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ యీ ప్రతిపాదన చేసి ఉన్నారు. ఈ సమావేశాన్ని కూడా ఆయనే సమావేశకర్తగా ఏర్పాటు చేశారు. రెండు రోజుల యీ సమావేశానికి వచ్చిన ప్రతిపక్ష రాజకీయ పార్టీలు అన్నింటి ప్రతినిధులు యీ ప్రతిపాదనని సక్రమంగా ఆమోదించారు.

ఈ కార్యక్రమానికి సన్నతును చేకూర్చటం నిమిత్తం, ఒక ఉప సంఘాన్ని కూడా సమావేశం ఏర్పాటు చేసింది.

ఎన్నికల సంస్కరణ జరిపించాలని విద్య విధానంలో మార్పులు చేయాలని, రాజకీయ జీవనంలో అవినీతిని అంత మొందించాలని, బీహారు అసెంబ్లీని రద్దు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే నిమిత్తం యీ ఘెరావ్ కార్యక్రమంలో చేరుటకు, విద్యార్థి, యువజన నాయకులు రెండు రోజుల సమావేశం మొన్న నిర్ణయించింది.

ఢిల్లీలో జరుగుతున్న రాజకీయ సమావేశం తన కోర్కెలకు మద్దతుగా దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నడుపుటకు, జాతీయ సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది.

ఆకాశవాణి—ఆల్ ఇండియా రేడియో అన్ని కేంద్రాలవద్ద పక్షపాత వైఖరికి నిరసనగా ప్రదర్శన జరపాలన్న శ్రీ జె. పి. నారాయణ్ సూచనని సమావేశం ఆమోదించింది.

ఆకాశవాణి ముందు ప్రదర్శనలకు తేదీని, జాతీయ సమన్వయ కమిటీ నిర్ణయిస్తుంది.

ఉపసంఘంలో సమావేశానికి వచ్చిన ఒక్కొక్క పార్టీ నుంచి ఇద్దరేసి ప్రతినిధులు చొప్పున ఉంటారు.

బీహారులో ప్రజా ప్రతిఘటనను సహాయంగా జాతీయ సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలన్న శ్రీ నారాయణ్ సూచనని కూడా సమావేశంవారు ఆమోదించారు.

దేశంలో సమైక్య రాజకీయ పార్టీని దేనినయినా నాయకత్వం వహించి నడిపించటానికి తన అశక్తతని, తన ప్రారంభోసన్యాసంతో శ్రీ నారాయణ్ వ్యక్తం చేశారు.

ప్రస్తుత పరిస్థితిలో ధృడత్వం, ఐక్యత ఏదయినా ఉంటే అది తాను ఏ రాజకీయ పార్టీకిని చెందక పోవటంవలననే సంభవించిందని ఆయన చెప్పారు.

తాను ఉద్యమాన్ని రాజకీయ పార్టీలసమైక్య సంఘటనగా తాను పరిగణించజాలమని ఆయన చెప్తూ, "రాజకీయ పార్టీలు మాత్రం ప్రజల ఉద్యమాలు భాగంగా ఉండవచ్చును" అన్నారు.

అయితే తాను ఇప్పుడు ఏమి చేస్తున్నానో అట్టి కార్యక్రమం ముందు కూడా కొనసాగించగలనని సర్వోదయ నాయకుడు ప్రకటన చేశారు.

బీహారు ప్రజలలో తన ఆశయం కోసం పోరాడటానికి "సంసిద్ధత" ఉందనీ, గుజరాత్ లాగా ఆందోళనలో పాల్గొనుటకు విద్యార్థుల శక్తిని ఒక మార్గంగా మళ్లించవలసి ఉందనీ ఆయన అన్నారు. లేని పక్షంలో విద్యార్థి శక్తి వమ్ము అయిపోయే ప్రమాదం ఉంద న్నారు.

తాను ఢిల్లీ రావటంలో ఆశయం, ఈ సమావేశానికి వచ్చిన ప్రతినిధులు సరిగా అవగాహన చేసుకోలేదని శ్రీ నారాయణ్ నిరుత్సాహం వ్యక్తం చేశారు.

ముఖ్య విషయం ఏమి అంటే, బీహారులో పోరాటానికి దేశంలో ప్రజాస్వామ్యంపట్లనూ మానవ హక్కులపట్ల గౌరవం ఉన్న ప్రజలంతా చేయూతనివ్వాలి. దేశంలో ఇతర ప్రాంతాలకి యీ పోరాటాన్ని విస్తరించబోయే ముందు, బీహారులో అది విజయవంతం కావాలి అని శ్రీ నారాయణ్ అన్నారు.

ఈ పోరాటానికి నిధులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిధులు లేనిదే ఏ పోరాటం నిర్వహించలేమని అన్నారు. ప్రజలు ఏమని అన్నప్పటికీ తాను సంతకం చేసిన కూపనుల ద్వారా తన ఉద్యమానికి రు 10 లక్షలువసూలు చేయటం జరిగిందని ఆయన చెప్పారు.

సమావేశానికి సర్వోదయ ఉద్యమం, జనసంఘం, బి. ఎల్. డి, సంస్థా కాంగ్రెసు, సోషలిస్టు పార్టీ, డి. ఎం. కె., ఆర్. ఎస్. పి., అకాలీదళ్, ఆర్యసభ, హర్యానా, మరి కొన్ని ప్రాంతీయ పార్టీలు, గ్రూపులు వాటికి చెందిన నాయకులు హాజరైనారు.

సమావేశంలో పాల్గొన్న ప్రముఖులలో హిందుస్థాన్ టైమ్స్ సంపాదకుడు, శ్రీ బి. జి. వర్గీస్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రధాన సంపాదకుడు శ్రీ ఎస్. ములాగావ్‌కర్, శ్రీమతి నయనతారా, సెహగాల్, శ్రీ షహాబ్ అహమ్మద్ షమీమ్, శ్రీ పి. జి. మావలంకర్, శ్రీ ఎస్. ఎం. జోషి, బి. ఎస్. మిన్హాస్ ఉన్నారు.

ఎలక్ట్రానిక్ సాధనంతో నడిచే టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు

త్వరలో ఏర్పాటు కాగల సూచన

న్యూఢిల్లీ, నవంబరు 26 : భారతదేశంలో త్వరలో ఎలక్ట్రానిక్ సాధనంతో నడిచే టెలిఫోను ఎక్స్ఛేంజీలు ఏర్పాటు కాగలవని, కమ్యూనికేషన్ల మంత్రి డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ నిన్న ఇక్కడ తెలిపారు.

రాజ్యసభలో టెలిగ్రాఫ్ వైర్స్ (అక్రమంగా కలిగి ఉండటం) సవరణబిల్లుపై చర్చకు మంత్రి సమాధానం ఇస్తూ, బెంగుళూరులోని ఇండియన్ టెలిఫోన్ పరిశ్రమ సంస్థలో టెలిఫోనుల క్యాచరింగ్ నడపగల ఎలక్ట్రానిక్ సాధనం అభివృద్ధి చేయబడ్డదనీ, దానిని త్వరలో పరీక్షించి చూడటం కూడా జరుగుతుందనీ, తెలియ జేశారు.

మంత్రి బిల్లుపై చర్చకి సమాధానంఇచ్చిన పిదప సభవారు బిలు ని మూజువాణిఓటుతో ఆమోదించారు.

బ్యాంకింగ్ సర్వీస్ కమిషన్ ఏర్పాటుకు బిల్లు

న్యూఢిల్లీ, నవంబరు 26 : ప్రభుత్వ రంగంలోని బ్యాంకులలో ఉద్యోగాలకు రిక్రూట్ చేయటానికి బాధ్యత అప్పగించబడే బ్యాంకింగ్ సర్వీస్ కమిషన్ ఏర్పాటుకు వీలు కలిగించే బిల్లును, ఆర్థిక మంత్రి శ్రీ సి.సుబ్రహ్మణ్యం నిన్న లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

బ్యాంకింగ్ కమిషన్, ఈ విషయంలో చేసిన సిఫారసును ప్రభుత్వం ఆమోదించి ఉన్నది. కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పద్ధతిలో ప్రభుత్వ రంగంలోని అన్ని బ్యాంకీలకు ఉద్యోగాలను రిక్రూట్ చేసుకొనే ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేయాలని బ్యాంకింగ్ కమిషన్ సిఫారసు చేసిఉన్నది.

ఈ కమిషన్‌కు ప్రాంతీయ కార్యాలయాలు ఉంటాయి. ప్రభుత్వరంగం బ్యాంకులలో గుమాస్తాల ఉద్యోగాలకూ, వాటిలో సమమైన కేడర్‌లకూ అభ్యర్థులను రిక్రూట్ చేసేబాధ్యత పై కమిషన్‌కు అప్పగిస్తారు.

ఆఫీసర్ల కేడర్‌లోని జూనియర్ స్థాయి ఉద్యోగాలకు కూడా పైన పేర్కొన్న కమిషన్ అభ్యర్థులను రిక్రూట్ చేస్తుంది.

చౌ—ఎన్ లైతో కిసింజర్ సమావేశం

పెకింగ్, నవంబరు 26: అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ హెన్రీకిసింజర్ నిన్న ఇక్కడ చైనీస్ ప్రధాని చౌఎన్‌లైని కలుసుకున్నట్టు అధికార చైనీస్ వర్గం వారు చెప్పారు.

చైనా విదేశాంగమంత్రి శ్రీ చియావో కువాన్ హువా, డాక్టర్ కిసింజర్ గౌరవార్థం ఏర్పాటు చేసిన విందుకు ముందు, పెకింగ్ లోని ఒక ఆసుపత్రిలో చౌఎన్‌లైని, కిసింజర్ కలుసుకున్నారు.

ఎన్నికల వ్యయంపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 26: కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షతనజరిగినసమావేశమై ఎన్నికల వ్యయం సమస్యను గురించి క్లుప్తంగా చర్చించినట్టు తెలుస్తోంది.

ప్రస్తుతం లోక్‌సభ చర్చిస్తున్న దిగుమతి లైసెన్సుల కుంభకోణం సమస్య పై ప్రతిపక్షం యిచ్చినను పార్టీ సభ్యులు ఏ విధంగా ఎదుర్కొనాలా అన్న విషయంపై కూడా సమావేశంలో ఎక్కువ సేపు చర్చ జరిగినని తెలుస్తోంది.

జవుళిపరిశ్రమ నిర్వహణ తీరు : లోక్‌సభలో తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 26: సరిగా పని చేయకుండా వున్న 103 జవుళి మిల్లుల జాతీయానికి ఉద్దేశించిన బిల్లుపై నిన్న లోక్‌సభలో జరిగిన చర్చ సందర్భంలో జవుళి పరిశ్రమ నిర్వహణ తీరును గురించి సభ్యులు తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంట్రోలు వస్త్రాల పథకం ఒక ప్రహసనం వలె వున్నదని సభ్యులు వ్యాఖ్యానించారు.

సెప్టెంబర్ 21 న జారీ చేసిన ఆర్డినెన్స్ స్థానంలో యీ బిల్లును ప్రవేశపెట్టారు. మిల్లుల రంగం సాంఘిక పరంగా తన బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమయిందని, అయినా ప్రభుత్వం దీనిపై పెద్ద మొత్తాలు విదేశీమారక ద్రవ్యం ఖర్చు పెడుతోందని శ్రీ మధులిమాయే విమర్శించారు.

జవుళి పరిశ్రమ నిర్వహణ అసంతృప్తికరంగా వుండటానికి ప్రధానబాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన ఆరోపిస్తూ, ఎగుమతుల పెంపుదల దృష్టిలో కంట్రోలు వస్త్రాల నిబంధనలను ప్రభుత్వం సడలించడం సక్రమం కాదన్నారు. మొదటి ప్రాతిపదికగా కాకపోయినా, మూడు నెలలకొకసారైనా మిల్లులు తమ కంట్రోలు వస్త్రాల కోటా ఉత్పత్తి విధించేట్టు ఆదేశించాలని ఆయన అన్నారు.

సక్రమంగా పని చేయని మిల్లులను స్వాధీనం చేసుకొనడానికి ఉద్దేశించిన ఈ బిల్లు ఆల్ప్యం వచ్చి శ్రీ లిమాయే ప్రశంసించారు. ఈ మిల్లుల సిబ్బంది సర్వీసులు కొనసాగాలన్న కోర్కెను ఆమోదించినందుకు బిల్లును ప్రవేశ పెట్టిన పరిశ్రమలశాఖ సహాయమంత్రి శ్రీ బి. పి. మౌర్య శ్రీ లిమాయే అభినందించారు.

సమర్థంగా అవసరవస్తు పంపిణీకి కేంద్రం పథకం

న్యూఢిల్లీ, నవంబరు 26: అత్యవసర వస్తువులకు శక్తిమంతమయిన ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను నిర్మించే కృషిలో భాగంగా పట్టణాలలో వినియోగదారుల సహకార సంఘాల ఏర్పాటుకు ఒక కేంద్ర పథకం రూపొందించబడుతున్నది. పరిశ్రమలు, పౌర సరఫరాల మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనలను రూపొందిస్తున్నది.

వినియోగ సహకారోద్యమం అభివృద్ధి పథకం కొత్త డిపార్ట్‌మెంట్ స్టోర్సులు, వారి చిల్లర దుకాణాలు స్థాపనకు ఉద్దేశిస్తున్నదని అధికార వర్గాల వారు తెలిపారు. అభివృద్ధి చెందేందుకు బాగా అవకాశాలున్న సంస్థలు పటిష్ఠమయిన మార్గంలో అభివృద్ధి చెందడానికి సహాయపడడం జరుగుతుంది. వినియోగదారుల సహకార సంఘాల సాంకేతిక మార్గదర్శకత్వం, నిర్వహణ, వాణిజ్య సంబంధమయిన మద్దతు సమకూర్చడం కోసం రాష్ట్ర వినియోగదారుల సహకార సమాఖ్యలను పటిష్ఠం చేయడంజరుగుతుంది.

దేశంలో టోకు, చిల్లర పంపిణీ వాణిజ్యములో మరింత శక్తిమంతమయిన పాత్రను నిర్వహించగల సంస్థలను పటిష్ఠం చేయడం ప్రస్తుతంపరిశీలనలోవున్నప్రతిపాదనలలక్ష్యం.

ప్రభుత్వ పంపిణీ వ్యవస్థకు అత్యవసర వస్తువులు మరింత తేలికగా లభించే అవకాశం కల్పించేందుకు గాను అలాంటి వస్తువుల ఉత్పత్తిదారులపై లెవీ విధించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది. దానితోబాటు జాతీయ, రాష్ట్రీయ సహకార వినియోగ సమాఖ్యలు తమ లాభాలు పెంచుకోవడానికి వినియోగదారులకు నాణ్యమయిన వస్తువులను సొంతగా సరఫరా చేయగలగడానికి ప్రత్యేకించి ఎంపిక చేసిన వినియోగ వస్తు పరిశ్రమలను నెలకొల్పునట్లు ప్రభుత్వం ప్రోత్సహించవచ్చును.

స్టెయిన్‌లెస్ స్టీలు పాత్రలు, విద్యుత్ పరికరాలు సుగంధద్రవ్యాలు, కాఫీ పొడరు తయారీ, బట్టల సబ్బులు, మాంసతయారీ మొదలయిన పరిశ్రమలు యీలా ప్రోత్సహింపబడే వాటిలో వున్నాయి.

రైల్వేలలో సమ్మె నిషేధం మరో 6 నెలలు పొడిగింపు

న్యూఢిల్లీ, నవంబరు 26: నేటి నుంచి మరో 6 నెలల పాటు, రైల్వేలలో సమ్మెను నిషేధిస్తూ, భారత రక్షణ నిబంధనల— డి. ఐ. ఆర్.— క్రింద ప్రభుత్వం ఒక ఆర్డరు నిన్న జారీచేసింది.

సమాజం జీవనానికి సరకుల సరఫరాని, అత్యవసర సర్వీసులను నిర్వహించుటకు రైల్వేలలో ఏ విధమైన సమ్మెను జరపనివ్వకుండా నిషేధించుట అవశ్యకం అని, ప్రభుత్వం భావించింది. రైల్వేలలో మొదటగా 6 నెలలపాటు ఏ విధమైన సమ్మె జరుపరాదనే నిషేధంతో ఆర్డరును గత ఏడాది నవంబరు 26 న తేదీన జారీ చేశారు. ఆ నిషేధాన్ని గత మే నెలలో మరో 6 నెలలపాటు పొడిగించారు.

చవాన్ బంగ్లాదేశ్ పర్యటన

ఢాకా, నవంబర్ 26: భారత విదేశీవ్యవహారాల మంత్రి శ్రీ వై. బి. చవాన్ డిసెంబర్ 7 న, మూడు రోజుల సుహృద్భావ పర్యటన నిమిత్తం ఇక్కడకు వస్తారని అధికారవర్గాల వారు చెప్పారు. శ్రీ చవాన్ విదేశాంగమంత్రి అయ్యాక బంగ్లాదేశ్ పర్యటనకు రావడం ఇదే ప్రథమం.

ద్వైపాక్షిక సంబంధాల పైన, ఉపఖండంలో తాజా పరిణామాల పైన శ్రీ చవాన్ బంగ్లాదేశ్ ప్రధాని, విదేశాంగమంత్రులతో చర్చలు జరుపుతారు.

EDUCATIONAL

B.Ed., LL. B. B. A/B. Com (Direct Final;) Direct P U.C. for Non-Matrics Last date extended with late fees; All courses recognised & postal studies Prospectus Rs.2/-M.O. UshaEveningCollege. Tambaram, Madras-600045. Ph:48770

సి. పి. డబ్ల్యుడి. మద్రాసు

విశాఖపట్నం పౌర విమానాశ్రయమందు ప్రస్తుతం వున్న టెర్మినల్ భవనము మార్పులు చేర్పులు పనులు మరియు 4వ ప్రణాళికా కాలంలో స్థానిక విమానాశ్రయంలో ప్రయాణీకుల వసతుల అభివృద్ధి పనులకు సెట్ హెడ్: లాంజ్ లో ఫర్నిచరు ఏర్పాటుచేయుట కొరకు సీలువేసిన టెండర్లను 2—12—74 వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మద్రాసు సెంట్రల్ డివిజన్ నెం. 1, సెంట్రల్ పి.డబ్ల్యు.డి. శాస్త్రిభవన్, నెం.35 హాడ్డోస్ రోడ్, మద్రాసు—6 వారు కోరుతున్నారు. అంచనా విలువ రు. 36,150. ధరావతు రు. 904. టెండరు ఫారము లు రు5.00 + 4% సేల్సు టాక్సు చెల్లించి (తిరిగి ఇవ్వబడదు) 30—11—74 సా. 5 గంటలవరకు పొందవచ్చును. వివరములకు 20—11—74 తేది ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడగలరు.

davp. 635 (616)74

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పబ్లిక్ వర్క్స్ - నీటిపారుదల శాఖ

లీజు నోటీసు

1.1.1975లగాయితు 31.12.1975 వరకు విజయవాడ వద్ద కృష్ణానదీ గర్భములో ఈ దిగువ నిర్దేశించిన ప్రదేశముల నుండి త్రవ్వి తీసుకొనిపోవు ఇసుకపై చెల్లించు సీనరేజి వసూలుచేయు. గుత్తాధికారము పొందుటకు గాను సీలువేసిన కొటేషన్లు ఈ దిగువ సంతకముదారుచే 21—12—1974 వ తేదీ సాయంకాలము 3 గంటల వరకూ తీసుకొనబడును. సదరు కొటేషన్లు ఆరోజు సాయంత్రం 4 గంటలకు తెరువబడును.

దరఖాస్తులు పంపుకొనుటకు ఆఖరు తేదీ 16—12—1974. ఆ తరువాత వచ్చు దరఖాస్తులు ఏ పరిస్థితులలోనూ ఆమోదింపబడవు.

కొటేషన్లు అందుకొరకు నిర్దేశించబడిన పత్రములపైన మాత్రమే వ్రాసి దాఖలు చేయవలయును. సదరు పత్రములు సెట్టు ఒకటికి రు 21 — (అక్షరాల యిరువది ఒక్క రూపాయలు మాత్రము అమ్మకపు పన్నుతోసహా) ట్రెజరీలో చెల్లింపు కృష్ణా సెంట్రల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి ఆఫీసులో 18-12—1974, 19—12—1974 తేదీలలో ఏరోజునైనా ఆఫీసు పనిచేయు వేళలో పొందవచ్చును. పైన ఉదహరించిన తేదీలను కారణము తెలుపకుండా పొడిగించుటకుగాని వచ్చిన కొటేషన్లు నిరాకరించుటకుగాని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారికి అధికారము ఉన్నది.

ఒకటవ భాగము

ప్రకాశం బ్యారేజి వద్దనుండి ఎగువ మార్గము 6.5 కిలోమీటర్ల వరకు గల మొత్తము నదీ గర్భము.

ధరావత్తు సొమ్ము రూ. 5,000 —

రెండవ భాగము

ప్రకాశం బ్యారేజి నుండి దిగువను గుంటూరుజిల్లా వైపు నదిమార్గము 6.5 కిలోమీటర్లవరకూ నదిమధ్య సీటిపాయకు దక్షిణం వైపు భాగము.

ధరావత్తు సొమ్ము : రు. 5,000 —

మూడవ భాగము

ప్రకాశం బ్యారేజినుండి దిగువను నదిమధ్య సీటిపాయకు ఉత్తరభాగములో కృష్ణాజిల్లా వైపు రివరు మార్గము 1.8 కిలోమీటర్ల వరకూ అనగా కృష్ణ లంక శివాలయం వరకు.

ధరావతు సొమ్ము : రు. 10,000 —

నాల్గవ భాగము

కృష్ణానది సీటిపాయకు ఉత్తరభాగములో ఎడమమార్గమును 1.8 కిలోమీటర్ల నుండి (కృష్ణలంక శివాలయము) 6.5 కిలోమీటర్ల వరకు అనగా యనమలకుదురు కొండ వరకు.

ధరావతు సొమ్ము : రు. 5,000 —

సదరు ధరావత్తు సొమ్ముముందుగా "రెవిన్యూ డిపాజిట్" ఖాతాకు ట్రెజరీలో చెల్లించి సదరు చలానా కొటేషనుకు జతపర్చి పంపవలెను. ధరావతు చలానా లేని కొటేషన్లు ఎట్టి పరిస్థితులలోను అంగీకరించబడవు. అంగీకరించిన కొటేషన్‌కు చెల్లించిన ధరావతు మొత్తం సెలంపరయుల వ్రకు నిర్వహణకుగాను సెక్యూరిటీగా ప్రభుత్వము వద్ద ఉంచబడును.

(Sd W. Rajagopalan,
Executive Engineer,
Krishna Central Division,
Vijayawada—2.

విజయవాడ.
16—11—74

ప్రకటన

కాంగ్రెసు ఆఫీసు రోడ్, గవర్నరుపేట, విజయవాడ—2లో వుంటూవున్న ది ఓరియంటల్ ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ (యూనిట్ స్టెర్లింగ్) కార్యాలయం తేది 25—11—1974 నుండి నెం. 27/14/3, (మొదటిఅంతస్తు), ప్రకాశంరోడ్, గవర్నరుపేట, విజయవాడ—2లో ది ఓరియంటల్ ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, బ్రాంచి కార్యాలయం, వద్ద పనిచేస్తూ వున్నది. పై యూనిట్‌కు చెందిన ఏజెంట్లు, ఖాతాదారులు తమ భవిష్యత్ భీమా వ్యాపారావసరములకు మా క్రొత్త చిరునామాతో సంప్రదించ కోరుతున్నాము. కొత్త బ్రాంచి ఆఫీసు టెలిఫోన్ నెంబరు, టెలిగ్రాఫ్ అడ్రసు ఈ క్రిందఇవ్వబడినవి.

ఫోన్ : 77825 & 77309

Grams: STERLING & NEGRINCO

వి వి. సుబ్బారావు,
ఆఫీసర్ ఇన్-చార్జి.

ESTD:1923. REGISTERED No. 131

దిండుగల్
చంద్రవిలాస్
వాసన పొగాకు & తుండు పొగాకు

తయారుచేయువారు: M.K.M. & బ్రదర్సు
మెయిన్ రోడ్, దిండుగల్. * 29, బందరు వీధి, మదరాసు-1.

అంధ్రప్రదేశ్, వేలూరు, మద్రాసు ప్రజల పిలుపు ననుసరించి రాక !

కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ

వైద్య వాచస్పతిని



ఈ క్రింది కేంద్రములలో సంప్రదించండి.

హైదరాబాద్: 1974 డిసెంబరు 2, 3 : ఉ.8.00 నుండి మ. 1 గం. సా 4నుండిరాత్రి 7.00 గం. రాజమహల్ హోటల్, కింగ్‌కోటిరోడ్, ఫోన్ : 40181
వరంగల్ : డిసెంబరు 4 : ఉ. 8.00 నుండి సా. 4గం. హోటల్ నటరాజ్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, స్టేషన్‌రోడ్, ఫోన్ : 262.
ఖమ్మం : డిసెంబరు 5 : ఉ. 8.00 నుండి సా 4, శేష్‌మహల్ (మైసూరుకేఫ్) స్టాండు సమీపము, ఫోన్ : 466.
ఏలూరు : డిసెంబరు 6 : ఉ. 8.00 నుండి సా. 4 గం. హోటల్ మధులు, ప్రభుత్వ హాస్పిటల్‌వీధి, ఫోన్ : 678.
కాకినాడ : డిసెంబరు 7: ఉ. 8.00 నుండి మ. 1గం. సా. 4 గం. నుండి రాత్రి 7 గం ఉడిపిలాడ్జి, తిలక్‌వీధి, ఫోన్ : 368.
విశాఖపట్నం : డిసెంబరు9 : ఉ. 8.00 నుండి మ. 1గం. సా. 4 నుండి రాత్రి 7 00గం
డిసెంబరు10 : ఉ.8.00నుండి సా.4.00హోటల్ వూటి,డాబాగార్డెన్స్ ఫోన్ 2493
రాజమండ్రి : డిసెంబరు 11 : ఉ. 8.00 నుండి సా. 6గం. హోటల్ అప్సర,ఫోన్ 827
భీమవరం : డిసెంబరు 12 : ఉ. 8.00 నుండి సా. 5గం. శంకర్‌కేఫ్,తాలూకాఆఫీసురోడ్
విజయవాడ : డిసెంబరు 13 : ఉ. 8.00 నుండి మ. 1 గం. సా. 4 నుండి రాత్రి 7 00గం.లు వెల్‌కమ్‌హోటల్, సుమతిబిల్డింగ్సుగాంధినగర్ ఫోన్ : 73286
తెనాలి : డిసెంబరు 14 : ఉ 8.00 నుండి సా. 6 గం.లు రత్నం లాడ్జింగ్, గాంధిచౌక్ సమీపం, ఫోన్ : 286.
గుంటూరు : డిసెంబరు 15 : ఉ. 8.00 నుండి సా. 6 గం.లు ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్, ఫోన్ : 21881.
ఒంగోలు : డిసెంబరు 16: ఉ.8.00గం.నుండిసా.5గం. హోటల్ అభిషేక్ జి టి రోడ్,
నెల్లూరు : డిసెంబరు 17 : ఉ. 8.00 నుండి సా. 5 గం. శ్రీ కోమలభాస్కర్, జొన్నలగడ్డ వారివీధి, ట్రంక్‌రోడ్ ఫోన్ : 376.
తిరుపతి : డిసెంబరు 18 : ఉ. 8.00 నుండి సా. 5 గం. బాలాజీలాడ్జి ఫోన్ 304
మదనపల్లి : డిసెంబరు19 : ఉ.8.00నుండి సా.5గం. జ్యోతిలాడ్జి,సి.టి.ఎం.రోడ్ ఫోన్ 80
అనంతపూరు : డిసెంబరు 20 : ఉ.8.00 నుండి సా.5గం. హోటల్ ఆరామ్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, న్యూటవున్, ఫోన్ : 218.
కర్నూలు : డిసెంబరు 21 : ఉ. 8.00 నుండి సా. 6 గం. ఉడ్‌లాండ్స్‌హోటల్‌ఫోన్220
నంద్యాల : డిసెంబరు 22 : ఉ. 8.00 నుండి సా. 5 గం. హోటల్‌శోభా, ఫోన్ 210
కడప : డిసెంబరు 23 : ఉ.8.00నుండి సా.5గం. హోటల్‌ప్రతాప్, రైల్వేస్టేషన్‌రోడ్, ఫోన్ : 711.
చిత్తూరు : డిసెంబరు 24 : ఉ. 8.00 నుండి సా. 5గం.ఎం.ఎస్.ఆర్.లడ్జి, హైరోడ్ ఫోన్ : 492.
వేలూరు : డిసెంబరు 25: ఉ.8.00నుండి సా.5 మణిమాన్షన్,గాంధిరోడ్, ఫోన్.1103
మద్రాసు: డిసెంబరు 26 27: ఉ.8.00నుండి మ.1గం. సా. 4 గం. నుండి రాత్రి 7 00గం. ఉడ్‌లాండ్స్‌హోటల్, ఎడ్వర్డ్ యెలియట్స్‌రోడ్, మైలాపూరు ఫోన్ 83111

ప్రతి నిముషము ఆలస్యంగాకుండా వీరు విమానంలో ప్రయాణం చేయుదురు

పై కార్యక్రమాన్ని గుర్తించుకొని, వీరి నిపుణతగల వైద్య సలహా పొందండి.

★గుండె జబ్బులు ★ భగందరము ★ కీళ్లవాతము ★ నరముల దవుర్బల్యము
★మూర్ఛ ★ఉబ్బసము ★జీర్ణాశయవ్యాధులు ★చక్కెరవ్యాధి ★మూలవ్యాధులు
★విషరక్తములు ★చర్మవ్యాధులు ★పక్షవాతము ఇతర దీర్ఘ వ్యాధులకు సంప్రదించండి

KALPA PHARMACY

Navaratna Chowk. JULLUNDUR CITY (Punjab.

KP-12

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ-రహదార్లు, భవనములు

టెండరు నోటీసు నెం. 2/74 తేది 11.11.74

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు లంప్సమ్ కాంట్రాక్టు పద్ధతిపై శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు, రహదార్లు భవనముల శాఖ, స్టేటు రోడ్డు సర్కిలు, విశాఖపట్టణము-13 వారికి సీలు వేసిన టెండరు సవోదు చేయబడిన మొదటి, రెండవ, మూడవ తరగతి కాంట్రాక్టర్లనుండి మరియు కంపెనీలనుండి కోరబడుచున్నవి. టెండర్లు తేదీ 17-12-74 సాయంత్రము 3-00 గంటల వరకు తీసుకొనబడును. అదే రోజున గం. 3—30 ని. లకు టెండర్లు తెరువబడును.

వరుస నెం.	పనిపేరు	ప్రథమ ధరావత్తు సొమ్ము			ధరావత్తు సొమ్ము ఎవరికి కట్టవలసినది	టెండరు షెడ్యూలు ఖరీదు అమ్మకపు పన్నుతోసహా	పని పూర్తి చేయు కాలము
1.	అక్కుపల్లినుండి బొడ్డు వానిపేటరోడ్డు 14కి.మీ. అభివృద్ధి పరచుట.	4500	3000		ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రోడ్లు భవనములశాఖ శ్రీకాకుళం	రు. 52.25	12 మాసములు
2.	గ్రాంధి —అక్కుపల్లి —కాశిబుగ్గ రోడ్డు 16 కి. మీ. అభివృద్ధి పరచుట.	3750	2500		డిటో	52.25	12 మాసములు
3.	రట్టినుండి హరిపురం రోడ్డు 4 కి.మీ. అభివృద్ధి పరచుట.	4500	3000		డిటో	52.25	12 మాసములు
4	[illegible] నుండి కోట బొమ్మాళి రోడ్డు 20 కి.మీ. అభివృద్ధి పరచుట.	7500	5000		డిటో	52.25	12 మాసములు
5.	కోట బొమ్మాళి నుండి నౌపాడ రోడ్డు 10 కి.మీ. అభివృద్ధి పరచుట.	3000	2000		డిటో	52.25	12 మాసములు

టెండరు పత్రముల కొరకు దరఖాస్తులను శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు రహదార్లు, భవనములశాఖ, విశాఖపట్టణము - 13 వారికి పంపుచూ వాటితోపాటు చలాను నిర్దేశింపబడిన మొత్తమును "882 అదర్ రెమిటెన్సు" జమకు పైన పేర్కొనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారికి జమ చేసి దానిలో సవోదు చేయబడిన కాంట్రాక్టరు ద్వారా పత్రముల నకలు పంపుచూ ది 10-12-74 సాయంత్రము 5-00 గంటల లోపున చేరునటు పంపవలెను. టెండరు పత్రములు ది. 13-12-74 న శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు, రహదార్లు, భవనములశాఖ, విశాఖపట్టణము- 13 వారినుండి పొందవచ్చును. శ్రీ సూపరింటెండింగు ఇంజనీరుగారు ఏ కారణముచేతనైననూ తగిన విధముగా నిరూపించ నవసరము లేకయే తమ ఇష్టముచొప్పున ఏ టెండరునైననూ తిరస్కరించుటకు అధికారము పొందియున్నారు.

ఎట్టిపరిస్థితులలోను టెండర్లకు ధరావత్తు సొమ్ము వాపసుచేయబడదు.

(సం) ఎస్. హనుమంతరావు,
సూపరింటెండింగు ఇంజనీరు,
రహదార్లు భవనముల శాఖ,
స్టేటు రోడ్డు సర్కిలు, విశాఖపట్టణము-13.

ఈ దిగువ కేంద్రములలో

రేపే విడుదల!

విజయవాడ	...శ్రీ దుర్గా కళామందిరం
గుంటూరు	... నాజ్ అప్సర (ఏసి)
నెల్లూరు	... శేష్ మహల్
మచిలీపట్నం	... బృందావన్ టాకీస్
ఏలూరు	... వెంకట్రామా టాకీస్
రాజమండ్రి	... అశోక్ మహల్
కాకినాడ	... కల్పన థియేటర్
విశాఖపట్నం	... లీలా మహల్
విజయనగరం	... థియేటర్ కల్పన
శ్రీకాకుళం	...రామకృష్ణా పిక్చర్ ప్యాలెస్
అనకాపల్లి	...రామకృష్ణా పిక్చర్ ప్యాలెస్
భీమవరం	... స్వామిజి టాకీస్
పాలకొల్లు	... లీలా మహల్
తాడేపల్లిగూడెం	... ప్రభాత్ టాకీస్
తణుకు	... వీరనారాయణ టాకీస్
ఒంగోలు	... శ్రీనివాస టాకీసు
అమలాపురం	... లీలా మహల్

★

తిరుపతి	... పళని పిక్చరు ప్యాలస్
చిత్తూరు	... ప్రమీలా టాకీస్
కర్నూలు	... చాంద్ టాకీస్
కడప	... రహత్ టాకీస్

★

హైదరాబాద్	... బసంత్
,,	... కమల్
,,	... రీగల్
సికింద్రాబాద్	... చిత్రాణి
వరంగల్	... శ్రీనివాస పిక్చరు పేలెస్

1-12-74 నుండి

అనంతపూరు	... నీలం థియేటర్

పి. వెంకటేశప్ప సమర్పించు

సప్తగిరి ప్రొడక్షన్స్

జీవితాశయం

నిర్మాతలు: వై. నరసింహస్వామి - కె. బసవీరప్ప

ఆంధ్ర సీడెడ్ విజయ పిక్చర్స్   ద్వారా విజయ సురేష్ పిక్చర్స్ VIJAYA

శ్రీ వేంకటేశ్వర స్వామికి మట్టిపూలు

తిరుమల కొండపై శ్రీ వేంకటేశ్వరస్వామి అందరు భక్తుల కన్నా మిన్నగా శ్రీ స్వామివారి పాదాల చెంత మట్టితో చేసిన పూలు చూసి పూజారులు ఆశ్చర్య పోతున్నారు! వేసిన తలుపులు వేసినట్లే ఉండగా ఈ మట్టిపూలు ఎలా వచ్చాయో ఎవరికీ అర్థం కావటంలేదు. బంగారు పూలకు బదులు మట్టి పూలతో పూజించడం అపచారం, అరిష్టం అంటున్నారు పూజారులు. ఈ వింతకు కారణం తెలుసుకోవాలంటే

శ్రీ వేంకటేశ్వర కళ్యాణం

వర్ణ చిత్రం చూడండి.

ఇదివరలో మీరు చూడని ఎన్నో విశేషాలతో నవ్యరీతిగా నిర్మించిన ఈ చిత్రంలో సాక్షాత్తు తిరుపతి శ్రీనివాసుని దర్శించి తరించండి!

కనబడుటలేదు

నన్నపునేని లక్ష్మీప్రభాకరరావు	నల్లమోతు గుణప్రసాద్
వయస్సు 30 సం. లు. చామన ఛాయ ఎత్తు 5'.5", కోల మొహము. దాదాపు నెరసిన జుట్టు. నీ తండ్రిగారైన శ్రీ నన్నపునేని వీరయ్య చౌదరి గారు తేది: 14—11—74 న స్వర్గస్థులైనారు కావున నీవు ఎక్కడ ఉన్నా యింటికి రావలసినది. మేమందరూ నీ రాకకై ఎదురుచూచు చున్నారు.	వయస్సు 22సం.లు.ఎత్తు 5'—5" చామన చాయ. గుండ్రని ముఖము. నీవు ఇల్లు విడిచిన దగ్గరనుండి నీ తల్లి దండ్రులు దిగులుతో ఉన్నారు. నీ స్నేహితులు నీ బంధువులు నీరాకకై ఎదురు చూచు చున్నారు. నీవు ఎక్కడవున్నా ఇంటికి రావలసినది.

ఇట్లు: నన్నపునేని వెంకటకృష్ణయ్య, నన్నపునేని హనుమంతరావు, (సోదరులు) కాకుమాను (ఫోన్:25) గుంటూరుజిల్లా. కొత్తపేట (ఫోన్: 22039) గుంటూరు—2



100% పోలియెస్టర్ కుట్టు దారము

సింథెటిక్ దుస్తులను కుట్టుటకు ఎంతో అనువైనది.

బట్ట ఉన్నంత కాలము మన్నుతుంది.

దాని ధర కొంచెము మాత్రమే ఎక్కువ.

కేలి-సింత్రెడ్‌ను వాడుతున్న దర్జీలు:

భీమవరం: బొంబే టైలర్స్ ★ఫేమస్ టైలరింగ్ హవుస్ ★రాఘూస్ టైలరింగ్ హవుస్ ★పాలకొల్లు: వి.డి.కె. టైలరింగ్ ★రెడ్డి టైలరింగ్ ★హరీస్ టైలరింగ్ ★రాఘూస్ టైలరింగ్ ★కాకినాడ: నావల్టీ టైలర్స్ ★బెంగుళూరు టైలరింగ్ హవుస్ ★రాయల్ టైలర్స్ ★ఫేమస్ టైలర్స్ ★ప్రిన్స్ టైలర్స్ ★బిజిలీ టైలర్స్ ★శ్రీనివాస టైలర్స్ ★వినార్ టైలర్స్ ★ఎస్. అల్లాపుద్దీన్ అండ్ సన్స్ ★డి.ఎస్. టైలర్స్ ★ఫిట్‌వెల్ టైలర్స్ ★ఎస్.కె. టైలర్స్ ★సన్‌రే టైలర్స్ ★ఇండియన్ టైలర్స్ ★విశాఖపట్టణం: జూబిలీ టైలర్ ★విజయనగరం: ఎం. పాపారావు ★డీలర్లు: విజయవాడ: షానాధుమల్ మంగీలాల్ ★పాపులర్ ట్రేడ్‌మార్ట్ ★మహమద్ ఇబ్రహీం ★ఫేమస్ టైలరింగ్ మెటీరియల్ * మచిలీపట్నం: మహమద్ ఇబ్రహీం ★విశాఖపట్నం: ఎం. ఎస్. ఖాన్ ★గుంటూరు: కొల్లా వెంకటసుబ్బారావు ★గుంటూరు పున్నయ్య పిడుగురాళ్ళ: శ్రీ విజయలక్ష్మి వెరైటీ కార్నర్ *గుడివాడ: ఫాయిస్ సెంటర్ * శ్రీ వెంకటేశ్వరా లక్ష్మీ ఫ్యాన్సీ స్టోర్స్ *ఉయ్యూరు: న్యూ ఆంధ్ర ఫ్యాన్సీ సెంటర్ *తణుకు: మామిడిపల్లి సుబ్బారావు ★రాజమండ్రి: తిరుమల టైలర్స్ * కాకినాడ: బాలాజీ జనరల్ స్టోర్స్, *పాండురంగా స్టోర్స్.

సిల్వర్ ప్రిన్స్

చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొనే బ్లేడ్...

నున్నని శుభ్రమైన క్షౌరాలను సమకూర్చే బ్లేడ్



Grant 6.TL

ధరణికోటలో హరిజనులకు పట్టాల పంపిణీ

గుంటూరు, నవంబరు 26: సాంఘిక సంక్షేమ శాఖమంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఈనెల 20 వ తేదీన ధరణికోట వద్ద 61 హరిజన కుటుంబము లకు నివేశన స్థలములకు పట్టాలు ఇచ్చారు. ఈ సందర్భములో మాట్లాడుతూ వారు పేదలకు ఆహారము, వస్త్రము, నివాసము సమకూర్చుటకు ప్రభుత్వ లక్ష్యమన్నారు.

తాలూకా సమితి అధ్యక్షులు శ్రీ పాదిరి అప్పారావు స్వాగతం చెప్పారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య అధ్యక్షత వహిస్తూ జిల్లాలో యింతవరకూ 13,000 కుటుంబాలకు నివేశన స్థలముకు 85 లక్షల రూపాయలు ఖర్చు చేయుట జరిగినదని చెప్పారు.

జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీ వి. పాపారావు వందన సమర్పణచేశారు. (స్వ.వి)

—:o:—

నేడే బందరులో విద్యార్థుల సమావేశం

విశాఖపట్నం, నవంబరు 26: బందరులో నవంబరు 27వ తేదీన రాష్ట్రంలోని విద్యార్థి సంఘాల ప్రతినిధుల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం జరుగుతుంది. విశాఖ ఉక్కు కర్మాగారం సాధనకు కలసికట్టుగా పనిచేసే కార్యక్రమాన్ని చర్చిస్తారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం సైన్సు, టెక్నాలజీ కళాశాలల అధ్యక్షుడు శ్రీ ఎ. కె. సేన్‌గుప్తా, ఇంజనీరింగ్ కళాశాల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. మురళి, ఎ. వి. ఎన్. కళాశాల సంఘం అధ్యక్షుడు శ్రీ డి. ఎన్. రాజు ఈ విషయం తెలియజేశారు.

బందరు టౌన్ హాల్ వద్ద విద్యార్థి ప్రతినిధులు 27 ఉదయం సమావేశం కావాలని, బోర్డింగ్ లాడ్జింగ్ ఏర్పాట్లు ఉన్నాయని పై ప్రకటనలో పేర్కొంటున్నారు. (స్వ. వి.)

టాక్సీ ఢీకొని సైకిల్ పై పోతున్న వ్యక్తి మృతి

ఏలూరు, నవంబర్ 26: మొన్న రాత్రి ఇక్కడ వసంతమహల్ వద్ద ఒక టాక్సీ, సైకిలు మీద వెడుతున్న హనుమంతరావు అనే వ్యక్తిని ఢీ కొనగా, అతను అక్కడికక్కడే మరణించాడు. టాక్సీ డ్రయివరు పరారీ అయ్యాడు. పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. రత్నయ్య దర్యాప్తు చేస్తున్నారు. (స్వ.వి)

కళాశాల అధ్యాపకుల వేతనపు స్కేళ్ళు

కాకినాడ, నవంబరు 26: విశ్వవిద్యాలయాల నిధుల సంఘం పునర్వ్యవస్థీకరించిన వేతనపు స్కేళ్ళను కళాశాల అధ్యాపకులకు వెంటనే అమలు పరచాలని ఆంధ్ర ప్రాంత ప్రభుత్వకళాశాలల అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వి. సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. (స్వ.వి.)

శ్రీ టి. జగన్నాధరావు కాలధర్మం

కాకినాడ, నవంబరు 26: న్యాయవాది మాజీ మునిసిపల్ కవున్సిలర్ కాంగ్రెసువాది శ్రీ తల్లాప్రగడ జగన్నాధరావు గుండెపోటు మూలంగా ఇక్కడ కాలధర్మం చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఆర్గురు కుమార్తెలు ఉన్నారు. (స్వ.వి.)

సుఖదాంపత్యజీవితం పొందండి



నపుంసకత్వము, శుక్ల నష్టము, శీఘ్ర స్ఖలనము ప్రత్యేక సుఖవ్యాధు లకుడత్తమ చికిత్స సంప్రదించండి.

డా. రాయ్

(Govt. Regd) SexSpecialist

ఉదయం 8 నుండి 1.00కు, సాయంత్రం 4నుండి రా. 9.30 వరకు.

రాయ్ మెడికల్ హాల్

గాంధీనగర్, అలంకార్ ఎదుట

విజయవాడ-3 Phone: 74658

మూలశంకకు

త్వరగా

నమ్మకమైన

హెడన్‌సా

విరేచనముతో

చికిత్సను పొందండి

శస్త్రచికిత్స

అవసరములేదు!

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

ప్రపంచము యొక్క ప్రప్రథమ డెటర్జెంట్ ఉతికే బార్.

సూపర్ 777

హెచ్చు తెల్లదనము, తక్కువ ఖర్చులో



సూపర్ 777 ఉతుకు ప్రపంచములో చమత్కారమైనది! ఇది క్రొత్త ఫార్ములా. దీనికి ఎక్కువ బట్టలను ఎక్కువ తెల్లగా, ఎక్కువ శుభ్రముగా ఉతికే సామర్థ్యము ఉన్నది—కఠిన నీళ్లలో కూడ! దీని ధర మామూలు బార్ సబ్బుల కంటె తక్కువ కూడ!

ఒక క్రొత్త రకపు ఉతికే బార్‌ను వాడడము ప్రారంభించండి—సూపర్ 777 డెటర్జెంట్ ఉతికే బార్!

shilpi dm 3/74 TEL

లక్ష్మీ చిత్రా

సత్యానికి సంకెళ్లు

కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: కె. ఎస్. ప్రకాశరావు

నిర్మాతలు: సి. రామమోహనరావు-జి.ఆర్.కె.కుమారం

వ.వారం

విజయ కంబైన్స్

VijayMandir VIJAYA

ఎరువులు ఎక్కువైనా, తక్కువైనా క్రొత్త వంగడాలే ఎక్కువ దిగుబడినిస్తాయి



గ్రోమోర్ 28-28-0   గ్రోమోర్ 14-35-14

అధిక దిగుబడి వంగడాలనే ఎల్లప్పుడూ పండించండి.

coromandel gromor కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్

126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-500 003

AIYARS CF 505 TL